717018701

# ప్రబోధ 4

పూలగుచ్ఛలు తెచ్చి పూజెంత చేసిన
మెచ్చుకొనడు తాను పుచ్చుకొనడు
హృదయకమలమివ్వ సదయుడై గ్రహియించు
సత్యధర్మప్రేమ శాంతి సాయి.

విద్యార్థులారా! అధ్యాపకులారా!

ఆధ్యాత్మిక ఖనిజసంపత్తికి పుట్టినిల్లని పేరుగాంచిన మనభారతదేశమున ధర్మము నానాటికి క్షీణించి, అధర్మము అభివృద్ధిగావించి స్వేఛ్ఛగా ప్రళయ శాసనము సలుపుచున్న సమయమునందు దీనిని అరికట్టి శాంతి భద్రతలను దేశమునకు అందించటమునకు విద్యార్థులే తగినసమర్థులు. విద్యార్థులారా! దేశసుస్థితికి విద్యార్థులే మూలకారణము. వారియొక్క స్థితిగతులను ఉత్తమమార్గమున మరల్చినప్పుడే దేశము శాంతి భద్రతలను అందుకోగలదు. విద్యార్థియొక్క నడతను, విద్యార్థులయొక్క ప్రవర్తన మానసికశక్తి పవిత్రమైన మార్గమునందు ప్రవేశపెట్టవలెను. దీనికి దేహపుష్టి ప్రధానము. దీనికి ఆటలు పాటలు వ్యాయామము. దీనియందు కూడను మనము క్రమశిక్షణను ఉల్లంఘించక, పవిత్రమైన మార్గములో, పవిత్రమైన భావముతో విజయాన్ని సాధించటానికి ముందుకురావాలి. ఇన్నివిధములైన కృషులు సలిపినప్పటికి యీ ప్రాకృతమైన దేశమునందు, జీవితమునందు యిది ఆధారము, యిది ప్రధానము అనే సత్యాన్ని మనము మరువరాదు. అదియే మనయొక్క జీవితాదర్శము. మనిషి మరణించినప్పటికిని ఆదర్శము మరణించునది కాదు. ఇది నిరంతరము సజీవమై రాణించేది. భుజించిన ఆహారము జీర్ణించుకోవచ్చుగాని ఆదర్శము యేనాటికి జీర్ణించునది కాదు. కనుకనే శాశ్వతమైన, సత్యమైన, నిత్యమైన, అనంతమైన ఆదర్శమును మనము అందించుటకు దీక్షబూనాలి.

విద్యార్థులు తమయొక్క సంస్కృతిని తాము యేమాత్రము కూడను యెరుగరు. ఇలాంటి సంస్కృతిని తాము సరిదిద్దుకొనుటకు అధ్యాపకులు తగిన సహాయకారులు. విద్యార్థులయొక్క జీవితము చక్కని సౌందర్యమైన పూలతీగవంటిది. దీనిని సక్రమమైనమార్గమున అల్లించినప్పుడే దీనికి ఒకవిధమైన శోభాయమానము కల్గుతుంది. విద్యార్థియొక్క జీవితము వృక్షమునకు వేరువంటివి. కనుకనే విద్యార్థియొక్క జీవితము ఫలవంతమైనదిగను, మంచి పవిత్రమైనదిగను దీనిని సరిదిద్దుకోవాలి.

ఒకానొకసమయములో ఒక మహారాజు ఒక exhibitionను నియమించాడు. ఈ యొక్క exhibition చాలా అద్భుతమైనది. ఆకర్షణీయమైనది. కాని వచ్చినవారందరు యీ exhibition

717018702

లోపలవారికి అవసరమైనపదార్థములు తీసుకొనివెళ్లవచ్చు. ఈవిధమైననిబంధనలచేత జీనినిసందర్శించినప్రతివ్యక్తి కూడను ఆ exhibition చూచి అందులోవారికి యిష్టమైనవస్తువులన్నికూడను తాము తీసుకొని వెళ్లేవారు.

ఇందులో ఒక సుందరమైన వనితప్రవేశించింది. ప్రవేశించి అన్నియుచూచి వట్టిచేతులతో తాను వెనుకకు వెళ్లుతుండాది. ఇది రాజుగమనించాడు. స్త్రీనా exhibition నీకు నచ్చలేదా? నీకు అనవసరమైనవస్తువులు నా exhibition లో లేవా? అనిప్రశ్నించాడు. మహారాజా నీ exhibition అనేది చాలాసుందరముగా వుంటున్నాది. నాకు అవసరమైనవస్తువులు కూడను యిందులో లేకపోలేదు. కానీనేను ఒకదానిని ఆకర్షించి ప్రేమించి యిష్టపడితినా యీయిష్టము దినదినమునకు పెరుగుతూనేపోతుంటాది. కనుక యీయిష్టాన్ని నేను అరికట్టుకొనే నిమిత్తమై యీవస్తువునునేను తీసుకొనిపోవటంలేదు. ఆశకు అంతము లేదు. ఆశించినకొలది ఆశలుమరింతపెరుగునే గానీ తరగవు. కనుకనే యీవస్తువులు యేమాత్రముకూడను ఆశించటములేదు. కారణమేమనగా నాఆశలు కొంచెము అరికట్టుకొనే నిమిత్తమై నేనుయీ విధమైన వ్రతమును పూనినాను అనింది. అయితే నీకు యిష్టమైనది యేమైనా వున్నదా అని ప్రశ్నించాడు రాజు. నేను ఆశించి ప్రయోజనమేమిటి? అది నాకు లభించే స్థితిలో వున్నదా అని నేను విచారిస్తున్నాను' అని అనింది ఆస్త్రీ. అప్పుడు యీరాజు చెప్పాడు. నీ అభీష్టము యేమిటో చెప్పు నేను తప్పక నేను ఆవస్తువునందిస్తాను అన్నాడు. ఆవనితసంతోషించింది. రాజా యిదిసత్యమైన వాక్కేనా లేక అసత్యమైనదా అని ప్రశ్నించింది. లేదు నామాట ఒక్కటే. నేను తప్పక నెరవేర్చగలను అన్నాడు. రాజా నాకు నీవే కావాలి అనింది. సరే నేటి నుండి నీవు నారాణిగా వుండమన్నాడు ఆరాజుగారు. అప్పటినుండి యీబాలికకు యీ exhibition అంతా తనదే. ఈ exhibition కు తానుయజమానురాలైంది. ఇంతకాలము ఆ exhibition చూసి యేదోకొన్నివస్తువులు ఆశించాలనివచ్చింది. కానీ రాజునే ఆశించటముచేత యీ exhibition తనయొక్కహస్తగతమైంది. ప్రపంచమంతయు కూడను భగవంతుడు నిర్మించిన ఒక exhibition. రాజాధిరాజ రాజ మహారాజ రాజు. అతనే భగవంతుడు. ఇందులో ప్రవేశించిన ప్రతిజీవి తనకు అవసరమైన వస్తువులను ఆకర్షించుకొని అందుకుంటూవున్నాయి. కాని ముక్తికాంత యిందులో ప్రవేశించింది. ఆమె దేనిని యేమాత్రము ఆకర్షించినప్పటికిని దానిని అందుకొనుటకు ప్రయత్నించలేదు. తాను ఆశించినది ఒక్క భగవంతునే. ఎవరిని ఆశిస్తే సర్వము తనహస్తగతమౌతుందో, యెవరిని మనము పొందినప్పుడు సర్వప్రపంచము కూడను మనయొక్క స్వాధీనమునందుంటుందో వారిని పొందాలి. వారిని ఆశించాలి.

వృక్షము వేళ్లకు నీరుపోసినప్పుడే ఆవృక్షమునందు వున్న ఫలపుష్పములు కూడను మనము అందుకోటానికి అధికారులమవుతాము. అట్లుకాకుండా కేవలము పుష్పములకు, కాయలకు, ఫలములకు మాత్రమే నీరు, యెరువులు పోస్తుంటే అవి మనకు దక్కవు. చిక్కవు. ఈప్రపంచ

717018703

ములోగల సమస్త పదార్థములు అస్థిరములు. అశాశ్వతములు. ఏదో కొంత కాలము తాత్కాలిక శాంతి సంతోషములు అందించగలవే గాని శాశ్వత సుఖశాంతులను మనము పొందలేము. ఆశకు దాసుడైన జగమంతటికిన్ తాను దాసుడే కదా. కనుక దైవానికి దాసుడు కావటమే జగమంతయు కూడను తనయొక్క దాసత్వమును పొందుతుంది. అంతవరకు మనము శాంతిని, సహనమును క్షమను కొంత వరకు పెంచుకోటానికి ప్రయత్నించాలి. ప్రతి కష్టమును మనము ఆనందముతో స్వీకరించాలి. ప్రతి బాధను ప్రతి నిందను ప్రతి నిష్ఠూరమును మనము సహించుకొని భరించాలి. ఏ అపకారమైనను మనము ఉపకారముగనే భావించాలి. ఈ వయస్సునందు అట్టి సమచిత్తమును మనము అభివృద్ధి పొందించుకన్నప్పుడే మనము దైవత్వము యొక్క అనుగ్రహానికి పాత్రులము కాగలము.

మీకు తెలుసు. పాశ్చాత్య దేశమునందున్న మహా తత్త్వజ్ఞాని సోక్రటీసు. ఈ సోక్రటీసు నిరంతరము యోచిస్తూ, యోచిస్తూ, యోచిస్తూ what is right, what is wrong, what is good what is bad. ఈ విధమైన విచారణ సలుపుతూ వుండేవాడు. ఒకనాడు నేనెవరు అనే సత్యాన్ని విచారణ చేస్తూ నిమగ్నుడైనాడు. ఆ విచారణములో ఒకనాడు సాయంకాలము తాను ఒక రోడ్డులో walking వెడుతున్నాడు. కానీ అదే రోడ్డు లోపల రిటైర్డు ఆఫీసరు తాను కూడ ఒక walking stick పట్టుకొని walking చేస్తూ వున్నాడు. ఆయన సంసారాన్ని గురించి విచారిస్తూ walk చేస్తున్నాడు. ఈయన తన తత్త్వాన్ని తాను విచారిస్తూ walk చేస్తూ ఈ మనుష్యులిద్దరు ఇంకే విధమైన విచారణ లేకపోటంచేత ఆ విధముగా వచ్చి కొట్టుకున్నారు. తక్షణమే ఈ రిటైర్డు ఆఫీసరు who are you అన్నాడు కోపముతో. తక్షణమే సోక్రటీసు నమస్కారము చేస్తూ అదే నాకు కావాలి నేనెవరో చెప్పండి అన్నాడు. ఆయన అన్ని విధములుగా కోపముగా తాను ధిక్కరించినప్పటికి తాను శాంతముగా Please tell me who am I. సరే ఈ ఆఫీసరుకు ఇదేమీ అర్థము కాలేదు. అర్థము కాకుండా తన నంత తాను వెళ్ళాడు.

తిరిగి ఇంటికి వచ్చాడు. easy chair లో కూర్చున్నాడు who am I, who am I. ఈ విధముగా విచారణ చేస్తూ కూర్చున్నాడు. సరే ఎనిమిది గంటలైంది. భార్య భోజనము వడ్డించింది. భార్య భోజనము వడ్డించింది. ఏమండి ఇక తయారైంది. రండి రండి అని పిలచింది పాపం. అది వినిపించుకోలేదు సోక్రటీసు. ఇతను యొక్క ఏదో యోచన చేస్తూ పరధ్యానములో వున్నాడు. ఒక గంటసేపు కాచుకుంది. ఆమెకు కోపం వచ్చింది. ఒక బిందెడు నీళ్ళను తీసుకుపోయి తలపైన పోసింది. కానీ ఆ సమయములోపల ఈ సోక్రటీసు నిత్యము వురుములు మాత్రమే వురిమింది. ఈనాడు కుంభవర్షము కురిసింది అన్నాడు. ఆ విధముగా శాంతాన్ని పొందాడు. నిజముగా ఈనాటి స్త్రీలే వచ్చి బిందెడు నీళ్ళు తలపై పోస్తే ఆమెను కొప్పు పట్టి ఈడ్చి కొట్టేస్తారు. కానీ ఆయన ఆ విధముగా కోపానికి అవకాశము ఇవ్వలేదు. ఆయన అనుకున్నాడు దినము తన భార్య యొక్క తత్త్వము తనకు తెలుసు కనుక వురుములు వురుముతూ వచ్చేది కానీ ఈనాడు వర్షముగానే కురిసింది అని శాంతముగా సహన భావముతో సరిదిద్దుకున్నాడు. ఈ సమర్థించుకొనే తత్త్వము చాలా అవసరము.

7|17018704

ఒక చిన్న ఉదాహరణము. మన క్లాసులో పిల్లలే వుంటుంటాము. ఏదో ఒక student వచ్చి యేదో ఒక పుస్తకము చదువుకోటానికి యివ్వమంటాడు. మనము యిస్తాము. యీవిధముగా రెండు మూడు పర్యాయములు అతనికి యిస్తాము. ఎంతయో help చేస్తాము. అన్నీ చేస్తాము. ఏదైనా యింకో సమయములోపల అతన్ని మనము యేమైనా అడిగినప్పుడు అతను యివ్వకపోతే మనకు కోపము వస్తుంది. అరే నేనంతా లెంగ్తు యిచ్చాను. అతనికి యెంతో help చేశాను నాకు యీనాడు ఒక చిన్న help చేయలేడా అని యీ చిన్న విషయములోపలనే ద్వేషాన్ని పెట్టుకొని యింక ఒకరికొకరు వ్యక్తిగతమైన విరుద్ధాన్ని అభివృద్ధిపరచుకుంటారు. ఇలాంటి సమయములో పతే మనము చాలా సహనాన్ని సాధించాలి. నేను యిచ్చాను తాను యివ్వలేదు. పాపం అతనికి యిష్టం లేకపోయిందనుకొని సమర్థించుకోటానికి తగిన వయస్సు యిది. చక్కగా యీ వయసులోపలనే సమర్థించుకొనే శక్తిని పెంచుకోవాలి.

తుకారాం విషయము మీకు బాగా తెలుసు. తుకారాంకు ఒకే ఒక యకరము భూమి వుండేది పాపం. అతను బీదవాడు. పరమభక్తుడు. నిరంతరము భగవంతుని చింతిస్తూ తన కాలాన్ని, తన కర్మలను యేదో గడుపుకుంటూ పోయేవాడు. ఒకనాడు చెరకు తోటను వేశాడు తన భూమిలో. ఇది ఫలానికి వచ్చింది. ఆనాడు బండి తీసుకొనిపోయి ఆ చెఱకును అంతా కొట్టి బండిలో వేసుకొని యింటికి వస్తున్నాడు. అతని యొక్క తత్త్వమును గుర్తించిన చిన్న చిన్న పిల్లలందరు తాతా నాకొక చెఱకు తాతా నాకొక చెఱకు అని అందరూ అడుగుతూ వచ్చారు. అతని యొక్క హృదయమే ప్రేమ హృదయము. చాలా మెత్తని హృదయము. అందరియందు దైవమున్నాడనే స్వభావము. దైవము యీ రూపములో వచ్చి అడిగినప్పుడు యివ్వకపోటమా ఛీ ఛీ అనుకున్నాడు. అడిగిన పిల్లలకంతా చెఱకు ఒక్కొక్క చెఱకు యిస్తూ వచ్చాడు. ఇంటి దగ్గరకు వచ్చేటప్పటికి ఒకే ఒక చెఱకు మిగిలింది పాపం. కాని యీ తుకారాం యొక్క భార్య మహా గయ్యాళి. ఏమిటండీ యింటిలో భార్య పిల్లలు మీకు జ్ఞాపకం వుందా లేదా. వున్నదంతా బయటివారికి దానధర్మాలు చేస్తూ వస్తుంటే నేను యేవిధంగా బ్రతకాలి అని చాలా చివాట్లు పెట్టింది. ఆయన ఫక్కున నవ్వుతూ కూర్చున్నాడు పాపం. ఈ నవ్వును చూచింది, ఆమెకు మరింత కోపము అధికమైంది. ఆ ఒక్క చెఱకు తీసుకొని అతన్ని బాగా కొట్టింది. అందులో ఒక్క తుండు ఆమె చేతిలో మిగిలిపోయింది. మిగిలిన తుండు క్రిందపడింది. విరిగింది. తుకారాం చెబుతున్నాడు. అమ్మా యెంత వుపకారం చేస్తివి నీవు నాకు అన్నాడు. కారణమేమనగా ఒకే ఒక చెఱకు మిగిలింది. పిల్లలకు, భార్యకు, నాకు యేవిధముగా దీనిని పంచుకోటము అనుకున్నాను. నీ భాగము నీవు చేతిలోనికి తీసుకున్నావు. మిగిలిన యీ భాగము నేను, నా బిడ్డలు తీసుకుంటాములే చాలా వుపకారము చేశావు అన్నాడు. కనుక యింటిలో యిలాంటి గయ్యాళి గంపలు వుండినప్పటికి వారియందు కూడను సవరించుకొనే సానుభూతిని, సమర్థతను సంపాదించుకున్నాడు. ఇలాంటి సహనభావము వుండటంచేతనే ఆనాటి వ్యక్తులందరు మహనీయులుగా మారుతూ వచ్చారు.

భగవంతుని నామము యెలాంటివారికైనా వున్నతస్థాయికి తీసుకొనిపో

తుంది. నిరంతరము రామనామము చింతించిన కోతి హనుమంతుడు. కానీ అంతటి కోతికి కూడను పరమ భక్తుడైన స్వరూపానికి తీర్చిదిద్దుకొని అతను భగవంతుని యొక్క స్థాయికి కొనిపోయాడు. కోతి జ్ఞాన హనుమంతుడు దైవత్వస్థానాన్ని పొందాడు. కారణము నిరంతరము రామనామమే. ఇంక పశువు నందిగా వుండిన పశువుకు ఈశ్వర వాహనముగా తయారు చేసుకొని అది నందీశ్వరునిగా మారిపోయింది. బ్రహ్మ విష్ణు మహేశ్వరాదులకు కూడను మించినటువంటి శక్తి కల్గినవాడు యీ హిరణ్యకశిపుడు. ఇతనికి పుట్టిన కుమారుడు కూడను రాక్షసుడే. ఈ దానవుడైన ప్రహ్లాదుడు నామము చేతనే దైవరూపాన్ని పొందింప చేశాడు. దానవుడు దైవరూపాన్ని పొందటానికి, వానరుడు దైవత్వాన్ని పొందటానికి, పశువు పశుపతి స్థానాన్ని పొందటానికి కారణము నామమే. కనుక మానవత్వము దివ్యత్వముగా మారటానికి నామమే అత్యవసరము.

మనము యేపని చేస్తున్నప్పటికిని దైవభావముతో మనము యీ పనిలో ప్రవేశించాలి. మనము కేవలము లౌకికమైన, భౌతికమైన భావముల చేత జీవితమును అంకితము గావించుకోరాదు. ఈ మనస్సనేది మహాగయ్యాళి. కనుకనే అర్జునుడు కూడను యనేకవిధములుగా కృష్ణుని ప్రార్థించి ప్రశ్నిస్తూ వచ్చాడు దీనియొక్క భావమేమిటని. చంచలం హి మనః కృష్ణ ప్రమాది బలవద్దృఢం. ఇది బలమైనది. ధృఢమైనది. చంచలమైనది. ఈ మనస్సును అరికట్టుకొనే మార్గమును నాకు బోధించమని ప్రార్థించాడు. అందులో యువకులైన మీ మనస్సు పిచ్చికోతి వంటిది. ఇలాంటి కోతిని మనము అరికట్టాలనుకొంటే కొన్ని రకములైన ప్రయత్నపూర్వకంగా మనలో వున్న దివ్యశక్తిని మనము ఆవిర్భవింప చేసుకోవాలి. దీనిని మనము అరికట్టుకోటానికి సామాన్యమైన మార్గములో మనము ప్రయత్నిస్తే మనము విఫలులమై పోతాము. దీనినే మనము నిరంతరము ఆధారము చేసుకుంటే మరింత అధోగతికి దిగజారిపోతాము. కొంత కాలము దానిని మరచిపెట్టుకోటానికి కొంత ప్రయత్నించాలి. ఈ మనస్సు యేదో పిచ్చి మార్గములో ప్రయాణము చేస్తూవుంటే దానిని పవిత్రమైన మార్గములోనికి ప్రయత్నపూర్వకముగా మరల్చటానికి పూనుకోవాలి.

మన ఆంధ్రదేశములోపల గొప్ప పండితుడు వుండేవాడు. ఈ పండితుడు మహా అద్భుతమైన గ్రంథాన్ని రాసాడు. దానికి నేషనల్ అవార్డు కూడా వచ్చింది. దానిని పేపర్సులో కూడ ప్రకటించారు. ఈ పండితుని యొక్క స్నేహితుడు ఆ పేపర్సులో ప్రకటించినదానిని చూచి చాలా ఆనందించి ఒక సాయంకాలము అతని యింటికి Congratulations చెప్పటానికి వచ్చాడు. హలో హలో మైబ్రదర్ Congratulations అన్నాడు. కారణమేమనగా నీవు బ్రహ్మాండమైన గ్రంథాన్ని రాసావు. ఆ గ్రంథము చిన్నది కాదు. చాలా పెద్దది. నీవే రాస్తివా లేక నీకు యెవరైనా సహాయకారులుండి రాసారా చెప్పుమన్నాడు. అతను కూడను చాలా ఆప్యాయముగా ఫ్రెండును పిల్చి సోఫాలో కూర్చోపెట్టుకొని మాట్లాడుతున్నాడు. భార్యకు చెప్పాడు పండితుడు కాఫీ తీసుకురమ్మని. ఆమె కాఫీ తట్టలో పెట్టుకొని తెచ్చింది యిద్దరికీ కాఫీ. ఈ లోపల ఆ వచ్చిన మిత్రుడు మరల అడిగాడు నీవు ఒక్కడివే రాసావా, యెవరైనా సహాయము

717018706

దూరా? అప్పుడు ఆ పండితుడు చెబుతున్నాడు. అయ్యా నేనొక్కడినే యింత గ్రంథాన్ని రాయగలిగానా లేదు నా ధర్మపత్ని చాలా సహాయము చేసింది అన్నాడు. ఆమె యిది వినింది. ఏమిటి పండితులంతా కూడను యిప్పుడు అబద్ధాలు చెప్పటం ఒక అభ్యాసమై వుంటుంటాది. నేను యే సహాయము అతనికి చేయలేదు. ఈ పుస్తకము రాసే సమయములో నేను యింటిలో కూడ లేను. నేను నా పుట్టింటికి వెళ్ళాను. కానీ యీయన నా పేరు చెబుతున్నాడే. యేమిటిది అని ఆశ్చర్యం వేసింది. అనుకుంది అప్పుడే అడుగుదామని. కానీ సంసారగుట్టు చాలా గౌరవముగా భావించుకోవాలి. ఈ సమయములో మనము అడగకూడదని నోరు మూసుకుంది. సరియింక ఆయన వెళ్ళాడు. సాయంకాలమైంది. తిరిగి యీయన యేదో రాసుకుంటున్నాడు. సమయము తీసుకుంది. ఈమె దగ్గరకు వచ్చింది. ఏమిటండీ యీ పండితులంతా రాయటము అబద్ధాలే. చెప్పటము అబద్ధాలే. మీరు పండితులని పెద్ద పేరు పొందారు యిక యేమిటి అర్థము అని అడిగింది. ఏమిటి నేను రాసింది అబద్ధము. నేను చెప్పిన అబద్ధము యేమిటి. యిప్పటికి నేను చెప్పను పండితః సమదర్శనః నేను యెప్పుడు కూడను సమత్వమే వుంటుంటాది. కనుక నేను అసత్యము ఆడను అన్నాడు. అప్పుడు ఆమె చెప్పింది. ఇప్పుడే కాదండి కొన్ని గంటల క్రితమే నా భార్య నాకు యెంతో సహాయము చేసింది యీ గ్రంథము రాసిన దాంట్లో అని అబద్ధమాడారు అనింది. నేను దీంట్లో యే మాత్రము అబద్ధమాడలేదన్నాడు భర్త. మరి పుస్తకము రాసే సమయములో నా పుట్టింట్లో వున్నాను మూడు నెలలు. నేను ప్రసవానికి వెళ్ళాను కదా నేను యెట్లా సహాయము చేశాను అంది. అదే నీవు నాకు చేసిన సహాయము అన్నాడు. నీవే యింటిలో వుంటుంటే నీకు కావలసినవి సప్లై చేయటానికి టైమంతా సరిపోతుంటాది. అప్పుడు నీవు యింటిలో లేకపోవటము చేత యే దో హాటలులో యింత కడుపుకు తీసుకొని హాయిగా ప్రశాంతముగా రాయగలిగాను. ఇదే నీవు చేసిన సహాయము.

అదే విధముగనే పురుషునికి mind ఒక wife. ఈ mind ని నిరంతరము యీ పురుషునిపై వత్తిడి పెడుతూ వుంటుంది. చాలా హింసిస్తూ వుంటుంది. ఈ మనసు కొంత దూరముగా అయినప్పుడు యితనికి ప్రశాంతత యేర్పడుతుంది. ఈ ప్రశాంతమైన సమయములోపల యెన్ని పవిత్రమైన పనులకైనా తాను వుపయోగించటానికి వీలవుతుంది. కనుక యీ చంచలమైన మనసును కొంత దూరము పెట్టటానికి మనము ప్రయత్నము చేసినప్పుడే పవిత్రమైన జీవితాన్ని, ఆదర్శవంతమైన జీవితాన్ని అందించటానికి వీలవుతుంది. కనుక మనసును కొంత విశ్రాంతిగా దూరముగా పెట్టటానికి మనము యేమి చెయ్యాలంటే పవిత్రమైన కొన్ని కర్మలలో ప్రవేశపెట్టాలి. అందుకోసమే యీ ఆటలు ఆడాలి. ఈ ఆటలు ఆడుతుంటే యీ మనసులో ప్రవేశించటానికి యే మాత్రము అవకాశము వుండదు. ఈ mind యీ యొక్క ఆటలపైనే యేకాగ్రత పొందుతుంది. అనవసరమైన విషయములలో యిది ప్రవేశించదు.

మీరు అనేకమంది చూచి వుంటారు. కోతిని ఆడించేవాడు ఒక కోతిని పట్టుకువస్తాడు. దాని మెడకు ఒక పగ్గము కట్టి దానిని తీసుకొని యింటికి వెళ్ళి, భిక్షము అడుగుతూ వుం

717018707

ఉడుకోతియజమాని. వారు వేసిన బిక్షాన్నంతాయిది పెరికి పెరికి తింటూ కూర్చుంటుంది. కనుక దానికి యింకే విధమైన పని పెట్టకుండా యేమి చేస్తాడు. తనదగ్గర కర్రను పట్టుకుంటాడు. ఆకర్రపైన యెక్కుతిమ్మనా దిగుతిమ్మన్నా ఎక్కుతిమ్మనా దిగుతిమ్మనా యెక్కటం దిగటం యెక్కటం దిగటం యీపని పెట్టాడు వాడు ఆపని యిది చేస్తూవుంటుంటే తనపని తాను చేసుకుంటూపోతాడు. తనకే శ్రమవుండదు. దీనికొకపని పెట్టాలి. మన మైండ్ అనేది mad monkey దీనికొకపని పెట్టాలి. దీనికి పనిలేకపోతే మనకు పని పెడుతుంది. అందువలననే మనమెుకకఠినమైన చర్యలలో పాల్గొన్నప్పుడు యీమైండ్ మనజోలికి రాదు. అది పోయినట్లంతా మనము పోతిమా దానితోపాటు మనము కూడా కోతులైపోతాము. Monkey Monkey రెండు దొరియంటే వూరికే వుండవు. ఏదో మెుట్టమెుదట ఆడుకుంటూ ఆడుకుంటూ మరింత రగడలు వేస్తాయి. అదివారి స్వభావములు.

మనసును మనము సరైన మార్గములో వుంచాలంటే యీవయసులోనే మనము practice చేస్తూరావాలి. మన practice యేమంటే కొని ఆటలాడుకోటం, పాటలుపాడుకోటం యీ మాటలు తగ్గించుకోటం యీవిధమైన ప్రయత్నపూర్వకముగా మనము సాధించాలి. ఇంకా యేదైనా నీకు అవసరమైంటుంటే పుస్తకాలు చదువుకో గ్రంథములు పఠించు. పిల్లలలో మీరు అధికముగా భాషించకూడదు. ఈవిధముగా అధిక భాషణవల్ల యేమైపోతుందంటే క్రమక్రమేణా అది ముదిరిపోయి అది కలహముగా మారుతుంది. పిల్లలు నిరంతరము ఆనందముగా జీవించటానికి ప్రయత్నించాలి. ఏమైనా కొన్ని విచారాలు వచ్చినప్పటికి తక్షణం దానిని ప్రక్కకు నెట్టివెయ్యాలి. ఎవరైనా యేదైనా మిమ్మల్ని కఠినమైన మాట అన్నారంటే దానిని మీరు చెవులకు తీసుకోకుండా మరచిపోటానికి ప్రయత్నించాలి.

ఈవిధమైన ప్రాక్టీసు యీవయసునుండి చేసినప్పుడే మరుముందుకు యెంతైనా పవిత్రమైన ఆదర్శమును అందించగలరు. చదివే చదువులతోపాటు యీవిధమైన కొన్ని క్రమశిక్షలను కూడ మనము అలవర్చుకోవాలి. ఈ సహనము సానుభూతి అనే దివ్యగుణములు మనము పెంచుకోవాలి. సమత్వమే వివేకానికి ఒక గుర్తు. ఇంతేకాదు బ్రహ్మచర్యమే నిజమైన నైతికానికి గేటురాయి. వినయమే విద్యకు సరైన గేటురాయి. మనయొక్క స్వార్థరాహిత్యమే వుత్తమస్థాయికి ఒక గేటురాయి. ఈవిద్యార్థులు యీనాల్గింటిని సరైన మార్గములో సాధించటానికి ప్రయత్నించాలి. సమత్వము, వినయము స్వార్థరాహిత్యము, బ్రహ్మచర్యము. ఇందులో యేఒక్కటిపోయినప్పటికి నవమానవత్వాన్ని నీవుకోల్పోతావు.

నిరంతరము మనహృదయములో దయ అనే దానిని మనము అభివృద్ధిపరచుకోవాలి. దయగలహృదయమే దైవమందిరమన్నారు. హృదయము అన్నారు: 'హృ' 'దయ' యీ హృదయము దయతో కూడినప్పుడే యిటి హృదయమవుతుంది. లేకపోతే గట్టిరాయి అవుతుంది. దయనుంచి వచ్చినదే హృదయము. కనుక భగవంతుడు హృదయవాసి అన్నారు. దయతో కూడిన హృదయము కనుక అక్కడే భగవంతుడు వున్నాడు. అందువలనే దయగలహృదయమే దైవమందిరము అన్నారు.

717018708

ఈదయకు చిహ్నమే ప్రేమ. ఈ దయా ప్రేమలయొక్క సన్నిహిత సంబంధ బాంధవ్యమే ధర్మము. ధర్మమునకు మారుపేరు ప్రేమ. ఈ ప్రేమ దయలయొక్క అనుభూతులే యీ ధర్మము. మనము ఒక్క ప్రేమను పెంచుకొంటె మా దయా ధర్మములు రెండు అందులోనే ప్రవేశిస్తాయి. కనుక విద్యార్థులైన మీరు సాధ్యమైనంతవరకు పవిత్రమైన భావములతో, పవిత్రమైన చర్యలలో, పవిత్రమైన మార్గములందు ప్రవేశించి సార్థకమైన జీవితమును అందించాలని నేను ఆశిస్తున్నాను.

అల్పవస్తువులను మనము ఆశించి, అల్పజీవితాన్ని మనము గడపటానికి ప్రయత్నించేకంటే, అధికమైన దానిని ఆశించి, ఉన్నతమైన జీవితాన్ని గడపటానికి కృషి చెయ్యాలి. ధ్రువుడు కూడను చెప్పాడు. మహా గొప్ప తపస్సు చేశాడు. అతని వయస ఆరు సంవత్సరములు. కాని తపస్సు చేస్తూ చేస్తూ ఆ నిర్మలమైన హృదయము, నిస్వార్థమైన హృదయము, పవిత్రమైన భావముతో తాను తపస్సు చేయటంవల్ల మహావిష్ణువు ప్రత్యక్షమయ్యాడు. తెల్లని పవిత్రమైన కాగితముపైన యెలాంటి గీతలు గీసినా గాని అవి అందముగానే కనిపిస్తాయి. నల్లటి పేపరుపైన యెలాంటి గీతలు గీచినా ఆ నలుపులోన నలుపు చేరిపోతాయి. మంచి అందమైన, సుందరమైన భగవంతుని చిత్రము వ్రాసినప్పటికి అది మనకు కనిపించదు. ఈ యొక్క చిన్నపిల్లలు చాలా నిర్మల హృదయులు. నిస్వార్థమైన హృదయాలు. ఇలాంటి దానిలో మీరు యే విధముగా భగవంతుని పిలిచినప్పటికిని తక్షణం అక్కడ ప్రత్యక్షము కావటానికి అవకాశముంటుంది.

ఒక చిన్న ఉదాహరణము చూడండి. చంటి బిడ్డను తొట్టెలో పండబెట్టి అమ్మ పైలం తస్థలోపల పని చేసుకుంటూ వుంటుంది. ఆ బిడ్డ లేచి కెవ్వున అరచేటప్పటికి ఆ పరకను అక్కడ పారవైచి చేతిలో వున్న వస్తువులు అక్కడ విడిచి పరుగెత్తి వచ్చేస్తుంది. అది తల్లి యొక్క ప్రేమ. ఒక్క తూరి ఆర్తుడై భగవంతుడాయని పిలుస్తే తాను యెలాంటి పరిస్థితిలో నున్నాగాని తక్షణ భగవంతుడు దిగివచ్చి రక్షిస్తాడు. ఈ బిడ్డ యేడ్చిన తక్షణమే తల్లి నా బిడ్డ యే తాళానికి సంబంధించి యేడుస్తుంది యే రాగముతో యేడుస్తుంది అని యోచించదు. అదే విధముగనే భగవంతుడు వీడు యెట్లా ప్రార్థిస్తున్నాడు అని యేమాత్రము విచారించడు. ఒక తూరి ఆర్తుడై ప్రార్థిస్తే తాను యే కారణాన్ని చూడకుండా తాను దిగి వస్తాడు. ఆ ధ్రువుడు ప్రార్థించేటప్పటికి విష్ణువు ప్రత్యక్షమయ్యాడు. నాయనా నీకేమి కావాలి అన్నాడు. స్వామి! నేనేదో అమాయకత్వములోపల అజ్ఞానములో మునిగి నేనేమో కోరి నిన్ను ప్రార్థించటానికి వచ్చాను. ఒక గాజుముక్కను వెతుకుతూ వచ్చాను. నాకు పెద్ద వజ్రమే దొరికింది. నీటి బిందువు కోసం నేను వెతుకుతూ వచ్చాను. అమృత కలశమే నా హస్తానికి చిక్కింది. ఈ నీటి బిందువును చూచి అమృత కలశాన్ని వదలుకుంటాడా యెవరైన. ఈ విలువైన రత్నాన్ని చూసి ఆ గాజుముక్కను చేతిలో పెట్టుకుంటాడా యెవరైనా. ఇదుగో నా రెండు హస్తములతో నేను నీ పాదములే పట్టుకుంటాను. నీవు తప్ప నాకు అన్యము అక్కరలేదన్నాడు. చూడండి ఆశించింది వచ్చింది ఒకటి కాని అనుభవించింది మరొకటి.

మనము యేదో ఒక కార్యాన్ని ఆశించి యిక్కడకు రావచ్చును. విద్యకోసము రావచ్చును. ఇంకే విధమైన డిగ్రీలు పొందుటకు రావచ్చును. కాని దానిలో కూడను యీ పవిత్రమైన సన్నివేశము మీకు

7170|8709

ప్రశ్నించటము అదృష్టము. కాని యింతట్లో మా చదువులు మానివేసి వుండమని నేను చెబుతూనే ఎప్పటికీ నేను చెప్పను. విష్ణువు కూడా యిమి చెప్పాడు. నీవే నన్ను ఆశించావు. ఆశించి వచ్చావు. కానీ వచ్చినదానికి చిక్కింది కానీ నీ ప్రతిజ్ఞను మాత్రం నెరవేర్చుకురమ్మని తిరిగి యింటికి పంపించాడు. కారణమేమిటి? మనస్యేకం, వచస్యేకం, కర్మణ్యేకం మహాత్మనామ్. మూడింటి యొక్క యేకత్వము కావాలి. నీవు యింటిలో తలదాచుకోటము నేను మహావిష్ణువును సందర్శించి తిరిగి అతని వరాన్ని పొంది నేను తండ్రి తొడపైన వచ్చి కూర్చుంటాను అని నీవు ప్రతిజ్ఞ చేశావు మనసులో. అడవిలోకి వచ్చి దేహముతో కఠినమైన తపస్సును ఆచరించావు. కానీ మాటను వేరే కోరుతున్నావు. ఇక్కడ దేహము మనసు ఒకటైంది. మాట వేరుగా మారిపోయింది. Body mind ఒక్కటైంది కాబట్టి మెజారిటీ అక్కడే వుంది. మాట వేరైపోయింది. మెజారిటీకే ఓటున్నారు కనుక నీవు తలచటము ఒకటి, చేయటము ఒకటి, అడగటము మరొకటి. కనుక నీవు యిక్కడ వుండటానికి వీలు లేదు. నీవు తల్లితండ్రులను సంతోషపెట్టి తిరిగి తరువాత కావలసి వుంటే రమ్మనమని చెప్పాడు.

కనుక యీనాడు విద్యార్థులు మనసులో యేమి తలచుకుంటారో మాటలో అదే చెప్పాలి. అదే సత్యము. ఈ మాటలో చెప్పి మనసులో తలచుకున్నదే చేతులతో చెయ్యాలి. అదే ధర్మము. కనుక యీ సత్యధర్మాన్ని మనము అనుసరించామంటే శాంతిప్రేమలు మనకు సులభముగా లభిస్తాయి. తలచుకున్న దానిని యే భయము లేకుండా నిర్భయముగా మీరు చెప్పటానికి ప్రయత్నించండి. దానిని సక్రమముగా చేయండి. ఇదే నిజమైన సత్యము. టీచర్సుకో, తల్లితండ్రులకో భయపడి అసత్యము ఆడనక్కరలేదు. ఏదో ఒకటి రెండు రోజులు కొంతవరకు మీకు ఆ బాధలు కలుగవచ్చు. సత్యము వల్ల క్రమక్రమేణా మీ జీవితము సత్యరూపాన్ని ధరిస్తుంది.

అందువలననే హరిశ్చంద్రుడు కూడా చెప్పాడు. సత్యాన్ని యెలాంటి పరిస్థితిలోనైనా వదలకూడదు అన్నాడు. సత్యము అనే River లో మనము పడదాము. దాటితిమా గట్టు చేరతాము. అలసితిమా మునిగిపోతాము. అంతేకాని దీనికి రెండో మార్గము వునకూడదు అన్నారు. ఈ ప్రపంచములో మనము పడ్డాము. సత్యాన్ని సాధించటానికి మన ప్రయత్నము చేసితిమా గట్టు చేరుతాము. ఈ సత్యమునకు జడిసి మనము అలసిపోతిమా మనము మునిగిపోతాము. ఈ దాంట్లో యే మాత్రం కూడను అలసట అనే దానికి చోటివ్వకుండా ధైర్యసాహసములతో మనము దీనిని సాధించటానికి ప్రయత్నించాలి. ఏనాటికొక్కడో అయిననూ యిందులో బయటపడితే చాలు.

ఒకరితో ఒకరు యేమాత్రము వ్యత్యాస భావము పెట్టుకోకూడదు. ఏదో వ్యక్తిగతమైన అభిప్రాయ భేదములు వుండినప్పటికిని మీరందరు కూడను ఒక్క భగవంతుని బిడ్డలుగా భావించుకోవాలి. రూపనామములలో భేదము వుండవచ్చును. శారీరకమైన శక్తిప్రపత్తులలో వ్యత్యాసము వుండవచ్చు. మీ భావములలో వ్యత్యాసము వుండవచ్చు. కానీ అందరికి జన్మము ఒక్కటే. ఇందులో యే వ్యత్యాసము లేదు. కనుక ఆ యొక్క జన్మతత్వాన్ని మనము హృదయములో సమత్వముగా భావించుకున్నప్పుడు అందరూ ఒక brothers గా తయారౌతారు. కనుక మీరందరు brotherhood of man

717018710

Fatherhood of man దీనిని మీరు సాధించటానికి ప్రయత్నించాలి.

ఈ ప్రపంచములో మనము చేరినందుకు ఆ exhibition లో చేరిన వాళ్ళు ఒక్కొక్కరు ఒక్కొక్కటి తీసుకొని పోయినట్లుగా మనము యేదో అనిత్యము, అశాశ్వతము అయినవి మనము తీసుకొనిపోరాదు. ఆ exhibition స్థాపించిన వ్యక్తినే మనము పొందితిమా యింతా కూడను హస్తగతమై పోతుంది. కనుక Master the mind అనేది మనము నేర్చుకోవాలి. Be a master mind అనేదానిని మీరు సాధిస్తే యింతకంటె మరింక గొప్పవిద్యను ఆర్జించిన వారు యే మాత్రము కారు. దీనికంటె గొప్ప విద్యలేవు. Help ever Hurt never ఈ రెండింటిని మాత్రము మీరు లక్ష్యములో పెట్టుకోండి. అందరికి సహాయము చేయండి. ఎవరిని బాధపెట్టకండి. మీయొక్క యింద్రియములను కంట్రోలు చేయండి. మీ యిక్రిసహానము కూడను మీ స్వాధీనమైపోతుంది. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్నారు. Practice makes man perfect అన్నారు. మనము ఆ practice లో పోయి perfect గా మనము నిల్వాలి. ఆ పెరఫెక్టు మర్ఫెట్ గా మారుతుంది. Murphet Man of Miracles రాసి యెంతమందికి యెన్ని విధాలుగా perfect అయ్యాడో చూడండి. ఆవిధముగా perfect mind తో మనము వుండాలి. కనుక నీవు పవిత్రమైన perfect ను సంపాదించాలి. కనుక మీరు ఆటపాటలను యే మాత్రము అలక్ష్యము చేయకండి. ఈ వయస్సునకు అది చాలా అవసరం. శరీరానికి ఆరోగ్యము నిస్తుంది. మనసుకు బలము యిస్తుంది. నిజమైన జీవితానికి తేజస్సును ప్రకాశాన్ని చేకూరుస్తుంది. ఇలాంటి దివ్యమైన జీవితములో ఆదర్శవంతమైన దానిని మనము అందించవచ్చును. ఏదో ఒకపని చెయ్యాలి చెయ్యాలి అంతేకాని చేతకాదని నిల్చోకూడదు.